
# ఉద్యోగం

## -కొడవటిగంటి కుటుంబరావు

సరస్వతీ ప్రచురణ సంస్థలో పనిచెయ్యాలని నాలుగేళ్ళుగా ఆరాటం. నేను బొత్తిగా వీధుల్లో అడుక్కు-తింటున్నవాణ్ణి కాననుకోండి. పుస్తకాల షాపులో కునికిపాట్లు పడుతూ, నెలకో నూట యాభై తెచ్చుకుంటున్నాను. నేనూ, నా భార్యా, పిల్లలూ ఒకపూట ఫలహారం చేసినా ఒకపూట తింటూనే ఉన్నాంగాని బొత్తిగా పస్తులుండడం లేదు. మైలు దూరంలో బీచి ఉన్నది గనుక రోజా నడిచిపోతాం. జమీందార్లల్లే బీచిగాలీ, బీచి దృశ్యాలు అనుభవిస్తాం. వేరు కడలె వాళ్ళు వచ్చి తను బుట్టలు మా ముఖాల మీద పెట్టినప్పుడు పక్కకు చూస్తాం. అవసరమైతే పిల్లలకేసి గుడ్లు ఉరుముతాం. కడుపుల్లో ఆత్మారాముడు కలవరపెట్టినప్పుడు లేచి ఇంటికి బయలుదేరి వెళ్ళి ఇంత ఫలహారం తిని, కడుపులో నీళ్ళు కదలకుండా నిద్రపోతాం.



పుస్తకాల షాపు ఉద్యోగానికి వంక పెడుతున్నాననుకునేరు. అదేమీ లేదు. దివ్యమైన ఉద్యోగం. అందులోనూ పట్నం బ్రాంచి. ఖామందు మనుషులు ఎపుడో తప్ప రారు. స్కూళ్ళూ, కాలేజీలూ తెరిచిన రోజుల్లో తప్ప ఆటే పని ఉండదు. ఎప్పుడో ఎవరో వచ్చి ఏ శతకమో, దండకమో కొనుక్కుపోతాడు. ఆ తరవాత కూర్చొని కబుర్లు చెప్పుకోవడమే.

కొందరికి వినోదాల వేలం వెర్రి- సినిమాలూ, నాటకాలూ, పాటకచ్చేరీలూ, అప్పుడప్పుడూ ఎగ్జిబిషన్లూ, ఎప్పుడైనా సర్కసులూ... ఎందుకివన్నీ డబ్బు ఖర్చు. పట్నంలో కానీ ఖర్చు లేకుండా ఎంత వినోదమైనా ఉంది. పార్కుకుపోయి చెట్లకేసి చూడు. ఊరికే రోడ్డు వెంట నడుస్తూ పోయినా ఎంతో అందమైన ఇళ్ళూ వాటి ముందు ఎంతో అందమైన తోటలూనూ, ఏ సినిమాల్లో చూస్తాం కొన్ని కొన్ని ఇళ్ళు చూస్తే అలాటి ఇళ్లలో ఉంటే ఎంత మజాగా ఉంటుందో ఆలోచిస్తూ నెలలు గడపవచ్చు. నామటుకు నేను సాయంకాలం పూటవెళ్ళి డేర్‌హౌస్ దగ్గిర నిలబడితే, ఏ ఇంగ్లీషు సినిమానో చూస్తున్నట్లుంటుంది. వచ్చే బస్సులూ, పొయ్యే బస్సులూ, జనమూ దూరంగా వెళ్ళే ఎలక్ట్రిక్ రైళ్ళూ... ఎంత సందడి. ఏమిటి సంగతి ఎన్ని జాతుల మనుష్యులు! ఎన్నిరకాల బట్టకట్లు! ఎన్నిరకాల తలకట్లు! తిరుపతి వెళ్ళొచ్చే వాళ్ళ మాట కాదు ఆడవాళ్ళ మాట... తమాషా చూశారో లేదో. కొన్నేళ్ళ క్రితం సినిమాలను విమర్శించే వాళ్ళు- ఎక్కడా లేని యిళ్ళూ, బట్టలూ, స్టయిల్సూ సినిమాల్లో చూపుతారని! ఇప్పుడు నేను చూసే ఇళ్ళూ, ఫాషన్ల ముందు సినిమా సెట్టింగులూ, స్టయిల్సూ దిగదుడుపుకు పనికిరావు...

అంచేతనేమిటంటే, నేను 'సరస్వతి ప్రచురణల'లో చేరాలని మనసుపడింది కేవలం డబ్బుకోసం అనుకోకండి... డబ్బు లేదని కాదు. ఇంకో యాభయ్యో, వందో హెచ్చు వస్తే రెండో పూట కూడా తిండే తింటాం, ఫలహారం మానేసి...

'సరస్వతీ ప్రచురణలు' పేరు ప్రఖ్యాతులు గల సంస్థ. మా పుస్తకాల షాపులాగా ఊరూ, పేరూ లేనిది కాదు. సగటున రోజుకో పుస్తకం వేస్తారు. ఒకరకం పుస్తకాలా ఆడవాళ్ళ పుస్తకాలు, మగవాళ్ళ పుస్తకాలు, ముసిలాళ్ళ పుస్తకాలు, పిల్లల పుస్తకాలు, అమ్మాయిల పుస్తకాలు, అబ్బాయిల పుస్తకాలు, బొమ్మలుండే పుస్తకాలు, లేని పుస్తకాలు, గద్య పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, నీతి పుస్తకాలు, నేరం పుస్తకాలు, వేదాంత పుస్తకాలు, విజ్ఞాన పుస్తకాలు, బెస్టు సెల్లర్లు, వర్స్ట్ సెల్లర్లు- సమస్తమూ వేస్తారు.

పుస్తకాలు రాసే వాళ్ళు రోజా తీర్థ ప్రజగా వస్తారు. ఎప్పుడన్నా వెళ్ళండి.



## మహాప్రస్థానం

మద్రాసులోని రాయల్ థియేటర్‌లో శ్రీకృష్ణ తులాభారం నాటక ప్రదర్శన జరుగుతోంది. రాజా విక్రమ దేవవర్మ ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ ప్రదర్శనలో స్థానం వారు సత్యభామ, ఈలపాట రఘురామయ్య గారు శ్రీకృష్ణుడు. శ్రీకృష్ణుని వేషానికి మొట్టమొదటగా ప్రోత్సహించింది స్థానం వారే కావడం వల్ల రఘురామయ్య గారికి ఆయనంటే గురుభావం- ఎప్పుడూ 'గురువు గారూ' అని పిలిచేవారు.

సత్యభామ ''సత్యం - ఆగ్రహం'' సీను ప్రారంభమైంది. స్థానం వారు కృష్ణ పాత్రధారి రఘురామయ్య గారికి తన కాలు తగిలేలా చేసి ''స్వామీ! ఎంత అపచారం జరిగింది'' అంటూ నయగారాలు సాగిస్తూ ఆయన కాళ్ళకు నమస్కరించారు. ఇదివరకు ఏ ప్రదర్శనలోనూ అలా జరిగి వుండకపోవడంతో రఘురామయ్యగారు కంగారు పడి, నాటకం సంగతి మర్చిపోయి- ''అయ్యో గురువు గారూ! ఇదేం పని'' అంటూ స్థానం వారికి పాదాభివందన చేశారు. ప్రేక్షకులు యిదేమిటని ఆశ్చర్యపోతుండగా ''కృష్ణా, మనం ఏకాంతంలో వున్నప్పుడు నేను నీకు గురువుననే సంగతి యింకెప్పుడూ అనకు సుమా'' అని రఘురామయ్యగారి పొరపాటును సరిచేస్తూ సన్నివేశాన్ని గుర్తు చేశారు స్థానం.

వాళ్ళ ఆఫీసు రిజర్వు బ్యాంకంత సందడిగా ఉంటుంది. ప్రొడక్షన్ సెక్షను, డిజైను సెక్షను, ప్రూఫ్ రీడర్ల సెక్షను, పేపరు స్టోరు, కంపోజింగ్ సెక్షను, ప్రింటింగ్ సెక్షను, బైండింగ్ సెక్షను, సేల్స్ సెక్షను, పబ్లిసిటీ ఆఫీసరు, ప్రింటింగ్ స్పెషలిస్టు- చెప్పతరం కాదు. అటువంటి చోట పడ్డట్టాయెనా, నేనింక భవిష్యత్తు గురించి ఆలోచించుకోనక్కర్లేదు. నెల తిరిగేసరికి వెంకటేశ్వరస్వామి హుండిలో మూడు లక్షలూ పడ్డంత గ్యారంటీగా నెల తిరిగేసరికి జేబులో జీతం డబ్బులు పడతాయి. అక్కడ పనిచేసే మందిలో నాకు దిష్టి అట్టే తగలదు.

నేనా ఏదైనా చేస్తాను. ప్రూఫ్‌లు దిద్దుతాను, డిస్పాచ్ చేస్తాను, ఉత్తరాలు టైపు కొడతాను, ఖాకీ డ్రెస్సూ, ఖాకీ టోపీ పెట్టుకుని ఆఫీసు బాయ్‌గా అటూ ఇటూ హడావుడిగా తిరగమన్నా తిరుగుతాను. ఏ పని ఇచ్చినా విశ్వాసంతో చేస్తాను.

ఆ మాటే రాశాను. నేను పెట్టుకున్న మూడు దరఖాస్తుల్లోనూ 'తమరు నాకు తమ మహోన్నతమైనటువంటి సంస్థలో ఏ చిన్న ఉద్యోగం ఇచ్చినా నేను తమకు జన్మజన్మలకూ ఋణపడి వుంటాను. నన్నూ, నా కుటుంబాన్నీ తమరే ఉద్ధరించిన వారవుతారు. నా సంసార బాధలూ, సొంత బాధలూ పట్టించుకోకుండా తమ పనిలోనే నిమగ్నుడనై ఉండగలవాడను' అని రాశాను. కాని మూటికీ సమాధానాలు లేవు.

మొదటి అప్లికేషను ఎవరికీ చూపకుండా పంపాను. దానికి అతీగతీ లేకపోయేసరికి, నా రెండో అప్లికేషన్ను ఎందుకైనా మంచిదని చంద్రానికి చూపించాను.

''ఏమిట్రా ఈ బీద అరుపులూ నిన్ను పెట్టుకుంటే వాళ్ళ లాభాలు పెంచటానికి విశ్వ ప్రయత్నం చేస్తానని రాయి. జవాబొస్తుంది'' అన్నాడు.

ఆ సమయంలో అక్కడే ఉన్న చంద్రం బావమరిది 'ఇప్పటికే వాళ్ళు టాక్స్ కట్టలేకుండా ఉన్నారేమో! సోషలిస్టు వే ఆఫ్ లైఫ్ కాదట్రా మరీ గొప్ప కాపిటలిస్టయితే తప్ప మధ్య రకం వాళ్లని బతకనివ్వరు. చిన్న రకం వాళ్లని చావనిస్తారు. చిన్నకారు, మధ్యకారు కాపిటలిస్టులు సింద్రీ చేరితే ఓ రెండు పుంజీల కాపిటలిస్టులు మాత్రమే మిగులుతారు. ఆ తరువాత సోషలిస్టువే!' అన్నాడు.

అతను తానేదో గొప్ప తెలివిగల వాణ్ణనుకుని నాన్సెన్స్ మాట్లాడుతాడు. అది తనకూ అర్థం కాదు, ఇతరులకీ అర్థం కాదు.

నేను చంద్రం బావమరిదికేసి కొరకొరా చూశాను. నాక్కావలసింది చంద్రం సలహా- వాడి బావమరిది వదురుడు కాదు.

'అయినా ఈ అప్లికేషన్లు అనేవి ఇప్పుడు ఔటాఫ్ డేట్. కాగితం ముక్కలకు విలువ లేదు. నిండు ప్రాణులు నీ పక్షాన నిలబడి పనిచేసి పెట్టాలి. అప్పుడే పని అవుతుంది' అన్నాడు చంద్రం.

నాకెవడు శిఫార్సిస్తాడు నేను 'సరస్వతి' వాళ్ళ నెవర్నీ ఎరగను. ఒకరిద్దరి ముఖాలు తెలిసి మాత్రం ఏం లాభం వాళ్ళు ఏం చేస్తారు ఎందుకు చేస్తారు చంద్రం ఎటూ తేల్చి చెప్పకపోవడం చేత ఆ అప్లికేషను పోస్టు చేసేశాను.

జవాబు కోసం మూడు నెల్లు ఎదురు చూశాను. ఈ మధ్య కాలంలో 'సరస్వతీ' వాళ్ళు కనీసం ముగ్గురు కొత్త వాళ్ళకు ఉద్యోగాలిచ్చినట్టు నాకు తెలియవచ్చింది.

ఈసారి మూడో అప్లికేషను ఇంకా వినయంగా రాసి, ఎందుకైనా మంచిదని పెద్ద వాడూ అనుభవజ్ఞుడూ అయిన మా ఎదురింటి త్రివిక్రమరావుగారికి చూపించాను. ఆయన తన గొయ్యికుర్చీలోంచి కష్టపడి లేచి వెళ్ళి కళ్లజోడు తెచ్చుకుని, ముందు మొదలూ చివరా చదివాడు. తరువాత మధ్య వాక్యాలు చదివాడు. చిట్టచివరకు మిగిలిన వాక్యాలు చదివాడు. తాపీగా కళ్ళజోడు తీసి కాగితం నాకిచ్చి కళ్ళు నలుపుకుని, 'అదే పొరపాటు' అన్నారు.

నా గుండె జారిపోయింది.

'అప్లికేషను సరిగా లేదాండీ' అన్నాను.

ఆయన చెయ్యెత్తి రెండుమూడుసార్లు అడ్డంగా తిప్పారు. దాని అర్థం అప్లికేషను బాగాలేదని కావచ్చు, అసలు విషయం అది కాదని కావచ్చు, నన్ను మాట్లాడవద్దనీ కావచ్చు. అర్థం ఏదైనా నేను మాట్లాడడం వృథా. అంచేత నోరు మూసుకుని ఆయనకేసి కళ్లు పెట్టుకు చూశాను. 'సెలవివ్వండి' అన్న ఫోజులో.

''కాపిటలిజం... అనగా పెట్టుబడిదారీ''- అని బరువుగా అని త్రివిక్రమరావు గారు ఆగాడు.

నేను మాట్లాడక, ఆయన్నే మాట్లాడనిచ్చాను.

'యొక్క ఫస్ట్ ప్రిన్సిపల్ ఏమిటంటే-' అన్నారాయన ఇంకా బరువుగా.


## సమ్-భావనలు

విజయవాడ ఆకాశవాణి కార్య నిర్వహణాధికారులలో ఒకరైన ఉషశ్రీ తెలుగు వారికి సుపరిచయులు. ఆయన రామాయణ ప్రవచనం నాస్తికులను సైతం చెవులు కోసుకునేలా చేస్తుంది. తెలుగు ప్రసంగాలు, ప్రసారాలలో తల మునకలు అవుతున్న ఉషశ్రీగారి దగ్గరకు ఓ రోజున ఓ పెద్ద మనిషి హఠాత్తుగా వచ్చి తనను తాను ఓ కవిగా పరిచయం చేసుకున్నాడు.

''ఏమిటీ తమరు వచ్చిన పని'' అని సూటిగా అడిగారాయన మామూలుగా మనకు విన్పించే గొంతుతో.

''ఏదైనా ఇప్పించాలి తమరు...'' అన్నాడా పెద్ద మనిషి. పని వత్తిడిలో వున్న ఉషశ్రీకి కొంచెం చిరాకు కల్గింది ఆ జవాబుకి.

''తమరేది యిప్పించినా సరే'' అన్నాడా కవి. వెంటనే ఆఫీసు కుర్రాణ్ణి పిలిచి ''వీరికో టీ ఇచ్చి పంపించు.'' అని హడావిడిగా స్టూడియోకి వెళ్ళిపోయారు ఉషశ్రీ. ఇస్తారేమో ఓ టాకు టాకి వెళ్దామని వచ్చిన ఆ కవి నిశ్చేష్టుడయ్యాడు.




'నౌఖరీ ఇచ్చేవారు ఫ్రీ యేజెంట్: పుచ్చుకునేవాడు ఫ్రీ యేజెంట్... అంచేతేమిటీ నువ్వు నీ లేబర్ పవర్- అనగా శ్రమశక్తి అవతలివాడికి ఇంతకని అమ్మేస్తావు. వాడు కొనుక్కుంటాడు. వాడిస్తానన్నది నీకు గిట్టుబాటు కాదూ, వెళ్ళిపోతావు.'

'వెళ్ళిపోనండి. వారిస్తామన్న దాంతోనే సరిపెట్టుకుంటానండి. అవసరమైతే రెండు పూట్లా ఫలహారమే చేస్తాం. తప్పుతుందా హరిశ్చంద్రాదులకి తప్పలేదు' అన్నాను.

త్రివిక్రమరావు గారు చాలా బాధలో ఉన్నట్టు మొహం పెట్టి, గార్డు పచ్చ జెండా ఊపినట్టు చెయ్యి గలగబా వూపాడు. అది నాకు ఎర్రజెండా అని గ్రహించి మౌనం వహించాను.

'నువ్వడిగేది అవతలివాడికి హెచ్చుగా తోస్తుందీ వాడు నీకు ఉద్యోగం ఇవ్వడు.'

'నాకు జీతం వొద్దన్నా వీళ్ళు ఉద్యోగం ఇచ్చేట్టు లేరండి' అన్నాను. అని ఆయన చెయ్యి ఊపేలోపల ఆగిపోయి, ఇంక మాట్లాడనన్నట్టు పోజు పెట్టాను.

''అంచేతనేమిటంటే, ఈ కృతజ్ఞతలూ, ఋణపడి ఉండటాలూ, ఇదంతా అప్లికేషన్‌లో అప్రస్తుతం.''

'మీరన్నది నిజమే అనుకోండి. కాని ఉద్యోగం ఇవ్వగలవాడు ఒకడూ,


దీపావళి శుభాకాంక్షలతో...

స్వగృహాఫుడ్స్ ®

ESTD : 1990

రాష్ట్ర, దేశ, విదేశాలలో తెలుగువారి సంప్రదాయ పిండివంటలలకు విశిష్టతను తెచ్చిపెట్టి స్వగృహ పేరుని సార్థకం చేసుకుంటూ, దీపావళి మరియు 10వ వార్షికోత్సవము జరుపుకుంటున్న శుభ సందర్భంలో

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాభివందనములు

| బందర్ రోడ్, విజయవాడ - 520 010 | 10/1, అరండల్‌పేట, గుంటూరు-522 002 |
| --- | --- |
| ఫోన్స్ : 475763, 626263 | ఫోన్ : 235350 |

★ డూప్లికేట్లను నమ్మవద్దు



## తిట్టు ఖరీదు రెండు రూపాయలు

ఆఫీసు ఎకౌంట్సు రాయడంలో నిష్ణాతుడైన శ్రీ అనుమకొండ సూర్యనారాయణ సుప్రసిద్ధ చిత్ర నిర్మాత, దర్శకుడు అయిన శ్రీ గూడవల్లి రామబ్రహ్మం వద్ద ప్రొడక్షన్ మేనేజరుగా చాలా కాలం పనిచేశారు. శ్రీ రామబ్రహ్మం యెంత విశాల హృదయులో అంత కోపిష్టి కూడా. ప్రతి చిన్న విషయానికి ఆగ్రహపడి ఆఫీసులో అందర్నీ కసురుకునే వారు. వారి ఉదార స్వభావం అందరికీ తెలిసిందే. కనుక యెవరూ అంతగా పట్టించుకునే వారు కాదు. ఒక చిత్రం పూర్తి అయి విడుదల అయ్యాక ఆఫీసులో అందరికీ రిలీజ్ లెటర్లు యిచ్చారు. శ్రీ సూర్యనారాయణకు కూడా యిచ్చి, చిత్ర నిర్మాణపు లెక్కలన్నింటినీ అప్పజెప్పమన్నారు. ఆ లెక్కల జాబితాలో 'నన్ను తమరు ఆ చిత్ర నిర్మాణ సందర్భంలో 642 సార్లు తిట్టారు' అని వివరణ రాశారు శ్రీ సూర్యనారాయణ. ఇది చూసిన శ్రీ గూడవల్లి తిట్టుకు రెండు రూపాయల వంతున లెఖ్ఖకట్టి 1284 రూపాయలను అందజేసి తన ఉదార స్వభావాన్ని ప్రదర్శించుకున్నారు.

ఉద్యోగం కావలసిన వాళ్ళు పదివేల మందీ ఉన్న చోట ఉభయులూ ఫ్రీ ఏజెంట్లలా అవుతారండీ' అన్నాను.

ఆయనకు కోపం వచ్చినట్టుంది.

'అలా అయితే మరి నీ యిష్టం.' అన్నాడాయన. అదే ఆఫీసై ఉండి, ఆ పక్కనే కాల్‌బెల్ ఉన్నట్లయితే, ఆయన ఆ కాల్‌బెల్ కొట్టి నౌకర్ని పిలిచి 'ఈయన్ని బయటికి పంపు' అనేవాడే.

ఆయన అంతపనీ చేసినట్టుగానే భావించి, నేనే లేచి ఆయన వద్ద సెలవు పుచ్చుకుని, రోడ్డు దాటి ఇంటికి వచ్చేసి, ఆ అప్లికేషను ఆ పూటే పోస్టు కూడా చేశాను.

నెల రోజులైంది. జవాబు లేదు. ఉంటుందని నే ననుకుంటే గదా

పొద్దునే మా యింటి ముందు టాక్సీ వచ్చి ఆగితే నేను అయోమయంలో పడ్డాను. మా యింటి కెవరూ రారు. టాక్సీలో అసలే రారు. ఎవరో ఎడ్రసు తెలీక వెతుక్కుంటూ వచ్చి ఉంటారనుకున్నాను. అందులోనుంచి పొడుగ్గా మా పార్వతీశం దిగేసరికి నాకు మరింత ఆశ్చర్యమయింది. పార్వతీశం నాకు స్వయానా పెత్తల్లి కొడుకు. వాణ్ణినేను చూసి పదేళ్ళయింది. వాడెక్కడ ఉంటున్నాడో, ఏం చేస్తున్నాడో నాకు ఉజ్జాయింపుగా కూడా తెలీదు. టాక్సీలలో తిరిగేపాటి డబ్బు సంపాయిస్తున్నాడన్న మాట. పోనీ, అదే చాలు.

''ఏంరోయ్, ఎప్పుడు రావటం'' అన్నాను వీధిలోకి వెళ్లి.

''నేను వచ్చి మూడు రోజులయింది'' అన్నాడు పార్వతీశం టాక్సీ వాడితో ఏదో అని లోపలికి వస్తూ.

'ఇక్కడే దిగకపోయావా'

'ఎందుకు మీ ఆవిడకు శ్రమ 'దాసప్రకాశ్'లో దిగా. మళ్ళీ ఇవ్వాళ సాయంకాలం ప్లేనులో వెళ్ళిపోతున్నా.'

టాక్సీలతో పోనివ్వక విమానాల్లో కూడా తిరుగుతున్నాడు. ఇకనేం ఏం చేస్తున్నానని నేను వాణ్ణి అడగలేదు. వాడు చెప్పలేదు. నేనేం చేస్తున్నాననీ. ఎంత జీతమనీ అడిగాడు. దాచకుండా చెప్పాను. వాడేమీ మాట్లాడలేదు. మా ఇల్లు చూశాడు. పిల్లల్ని చూశాడు. మా ఆవిడ కాఫీ ఇస్తానని భయపెడితే అంతకు ముందే తాగానని తప్పించుకున్నాడు. (ఇంట్లో కాఫీపొడి లేదు. బహుశా పాలూ లేవు ఎలా ఇద్దామనుకుందో అయినా ఆడవాళ్ళ విద్యలు మనకు అర్థం కావు) భోజనం చేసి వెళ్ళమన్నది- అది ఒక విధమైన బెదిరింపే.

'ఏ ఒంటిగంటకో తింటాను. ఈ లోపల పదిచోట్లకు తిరగాలి.' అన్నాడు వాడు.

ఓ అరగంటసేపు కబుర్లు చెప్పుకున్నాం. పదేళ్ళకు పూర్వంవి. తరువాత వాడు బయలుదేరే ప్రయత్నం చేస్తూ, 'బట్టలు వేసుకో. అలా తిరుగుదాం' అన్నాడు.

నేను ఎందుకని గాని, ఎక్కడికని గాని అడక్కుండా, వేసుకుని ఉన్న బనీను మీద చొక్కా వేసుకుని 'రెడీ' అన్నాను. కార్లలోనూ, విమానాల్లోనూ తిరిగే వాడు సయానా నాకు పెత్తల్లి కొడుకు కాకపోయినప్పటికీ, ఏట్లో దూకమంటే దూకేస్తాను. వాడి వెంట తిరగడానికి నేను మహా చేస్తే ఓ పూట షాపు పని ఎగ్గొట్టవలసి రావచ్చు. అదొక లెక్కలోది కాదు. షాపు రేపుంటుంది. పార్వతీశం ఇవాళ సాయంకాలానికల్లా విమానం ఎక్కేస్తాడు.

టాక్సీ బయట వేచున్నది. అందులో ఎక్కి కూర్చునేటప్పుడు మీటరు చూశాను. అయిదు రూపాయలు దాటింది. నా రోజుకూలి!

ఆ టాక్సీ తిన్నగా 'సరస్వతీ' ప్రొప్రయిటరింటికి పోకపోయినట్లయితే ఈ కథలోకి పార్వతీశం వచ్చి ఉండకపోను. నాకథలోకి వాడు అలా ఇలా కాదు. బాగానే వచ్చాడు.


'సరస్వతీ' ప్రొప్రయిటరు అల్లుడూ, పార్వతీశమూ మంచి స్నేహితులట. ఇద్దరూ ఒక ప్లేనులో వచ్చారు. మళ్ళీ ఒకే ప్లేనులో వెళ్ళిపోతున్నారు కూడాను.

మేం రాగానే ప్రొప్రయిటరు అల్లుడికి పార్వతీశం నన్ను పరిచయం చేశాడు. అతను నన్ను తన మామకు పరిచయం చేశాడు.

'వీడు నాకు చాలా దగ్గర బంధువండి, ఏదో పుస్తకాల షాపులో రాట్ అవుతున్నాట్ట. మీ ఇన్‌స్టిట్యూషన్‌లో ఇటువంటి వాడికి అపర్చునిటీ దొరకదా వీళ్ళ నాన్న ప్రెస్ నడిపాడు. వీడికి ప్రెస్ పని బాగా తెలిసి ఉండాలి. సగం అందుకే పుస్తకాల షాపులో ప్రవేశించాడేమో. ప్రెస్ వాసన వాడి రక్తంలోకి ఎక్కి ఉండాలి' అన్నాడు పార్వతీశం. అదొక జోక్ అనుకున్నట్టు అందరూ నవ్వారు. నేనూ నవ్వాను మరి. ఎందుకో చెప్పలేను. సరస్వతీ ప్రొప్రయిటరు నవ్వినప్పుడల్లా నాక్కూడా నవ్వొబుద్ధయింది.

'ఆపర్చునిటీ ఎందుకుండదూ లేకపోతే క్రియేట్ చేద్దాం!' అన్నాడు స.ప్రొ.

బ్రహ్మదేవుడు ప్రత్యక్షమైనప్పుడు హిరణ్య కశిపుడెలా ఫీలయి ఉంటాడో నేను ఊహించగలిగాను...




## స్వేచ్ఛా కుమారుడు

మొట్టమొదటగా శ్రీ ఆచంట జానకిరామ్‌కి కృష్ణశాస్త్రిగారితో మద్రాసులో ట్రాంబండిలో పరిచయమేర్పడింది. ఆ రోజు వెలిసిపోయిన అల్పా కోటు తొడుక్కుని సాదాగా కనిపించారు. మర్నాడు వారిద్దరూ తిరిగి మల్లంపల్లి వారింట్లో కలుసుకున్నారు. ఐతే నిన్నటి అల్పా కోటు లేదు. పక్కని మల్లె పువ్వులాంటి తెల్లని లాల్చి, కంటెమెడ, పెట్టుకోకుండా వదిలేసిన బొత్తాములు, గాలిలో రెపరెపలాడుతున్న మెడపట్టీ, ముఖాన అగరుచుక్క, కనుబొమలకు పునుగు రాసుకున్న అచ్చమైన భావ కవి కుమారునిలా వున్నారు. కాసేపయాక ''నిన్న ఆ వెలిసిపోయిన కోటు తొడుక్కున్నావెందుకు'' అని జానకిరామ్ అడిగారు. అందుకు శాస్త్రిగారు ''అదా... ఎవరో ఉద్యోగం యిస్తాం రమ్మన్నారు. వెళ్ళక తప్పింది కాదు. వారు అన్నంత పనీ చేస్తారేమోనని జడిసి ఆ కోటు తొడుక్కు వెళ్ళాను. అదృష్టవశాత్తూ వుద్యోగం రాలేదు'' అన్నారు.

వివరాలన్నీ ఇక్కడ ఏకరువు పెట్టనవసరం లేదు. స.ప్రా. నా ఎడ్రసు తీసుకున్నాడు. నేనా మధ్యాహ్నం దాసప్రకాశ్‌లో రెండు రూపాయిలన్నర లంచం తీసుకున్నాను.

ఆ రోజు నేనాఫీసుకేసి పోలేదు. ఆ ఆఫీసు అదే. ఆ పుస్తకాల షాపు- ఏనాడో చచ్చిపోయినట్లు నాకు భావన కలిగింది. ఇక నేనక్కడికి పుస్తకాలు కొనడాని గ్గూడా పోనేమోననిపించింది. ఆ సాయంకాలం పార్వతీశం ప్లేనుకు వెళ్ళిపోయి ఉంటాడు.

కాని మర్నాడు నేను షాపుకు యథాప్రకారం వెళ్ళినప్పుడు నిన్న జరిగినదంతా కలో, సినిమానో అన్నట్లున్నది. మూడు అప్లికేషనుల్లో కూడా నా అడ్రసున్నది. అదే ఎడ్రసును కాగితం ముక్క మీద రాసుకున్నంత మాత్రాన స.ప్రా. నాకు ఉద్యోగం ఇస్తాడా ఏదో మా పార్వతీశం తృప్తి కోసం అలా అన్నాడు. 'సరస్వతీ ప్రచురణలు మిధ్య. పుస్తకాల షాపు నిత్యం' అనుకున్నాను.

అక్కడే పొరపాటు పడ్డాను. ఈ మిథ్యావాదం నా తలలో బాగా ఇంకనిచ్చి ఓ వారం రోజుల అవతల నాకో ఉత్తరం వచ్చింది. నేను వచ్చి నా యిష్టం వచ్చినప్పుడు సరస్వతీ సంస్థలో పని ప్రారంభించవచ్చునని.

నేను స.ప్రా. కు అన్యాయం చేశాను. పార్వతీశం వెళ్ళిన మర్నాడే ఆ ఉత్తరం టైపయింది. ఎందుచేతనో వెంటనే అది పోస్టు కాలేదు. పెద్ద సంస్థ గదా! ఉత్తరాలు టైపు కొట్టినాక నాలుగు రోజులు నాన బెట్టి మరీ పోస్టు చేస్తారల్లే వుంది.

ఉత్తరం అందిన మర్నాడే సరస్వతీ ప్రచురణాలయానికి వెళ్ళాను. నడిచీ, బస్సు మీద, నడిచీ అక్కడికి చేరాను. గేటు వారు నన్ను చాలా అనుమానంగా



దీపావళి శుభాకాంక్షలతో

ఓం టూర్స్ & ట్రావెల్స్

3-6-14/3/4, హిమాయత్‌నగర్, లిబర్టీ రోడ్, హైదరాబాద్-29

ఫోన్స్ : 3222930, 3222358, 3222362

బ్రాంచ్ : 29-37-80, ఏలూరు రోడ్,
విజయా టాకీస్ ఎదురుగా,
విజయవాడ-2, ఫోన్ : 435415



పిడకల వేటలో రామాయణం

ఒకసారి నాటకోత్సవాలకు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆ సందర్భంలో వారికి సన్మానం కూడా ఏర్పాటు చేశారు. సన్మానానంతరం నాటక ప్రదర్శనలు వున్నాయి. సభా సదులందరూ నాటకాలను చూడాలనే ఆత్రుతతో వుండటం గమనించిన బాధ్యత గల ఒక ఉత్సవ నిర్వాహకుడు "అయ్యా! విశ్వనాథ వారు కవితా పఠనం తొందరగానే ముగిస్తారు. వెంటనే ప్రదర్శనలు ప్రారంభం అవు తాయి" అని ప్రేక్షక శ్రోతలకు మైకులో అభయం ఇచ్చాడు. సత్య నారాయణ గారు అతడి వైపు చురచురా చూసి "అయినా రామాయణంలో పిడకల వేటల్లే ఈ నాటకాల మధ్య కవి సన్మానం ఏమిటి సరే వైన్ వెర్సా చేసి రామాయణం ఆరంభిస్తా"నని కల్పవృక్ష పఠనం ప్రారంభించారు.

చూసి, 'ఎక్కడికి ఏం పని ఎవరితో పని' అని అడిగి, స.ప్రా.సంతకం గల ఉత్తరం తలకిందులుగా పెట్టి చూశాక, రిసెప్షనిస్టు గదికేసి చెయి ఊపాడు.

రిసెప్షనిస్టు నన్ను ఆప్తుడల్లే చూసినవ్వి, 'నేను తమకేం చెయ్యగలనండీ' అని ఇంగ్లీషులో అడిగాడు. క్రిష్టియన్ లాగున్నాడు.

నేను స.ప్రా. సంతకం గల ఉత్తరాన్ని అతనికి కూడా చూపాను.

'వోంట్యు ప్లీస్ టే క్యూర్ సీట్' అని, టెలిఫోన్‌లో ఏదో నంబరు కాల్ చేసి, 'హీజిన్‌జ్ట్ నిజోసిట్ ఎడ్ మోమన్' అన్నారు. ఆ తరువాత ఆ అబ్బికి నాలో పూర్తిగా ఆసక్తి పోయింది.

నేను దాదాపు పావు గంట సేపు కూర్చున్నాను. టెలిఫోన్ మోగుతూనే ఉంది. అతను అందులో మాట్లాడేటప్పుడు పులిలాగో, పిల్లి లాగో తప్ప మధ్యస్థంగా కుక్కలాగాగాని, గేదెలాగాగాని మాట్లాడనే లేదు.

ఉన్నట్లుండి అతను అకస్మాత్తుగా నాకేసి చూసి, 'యూర్ స్టిల్ హియా యూడ్ బెటర్గో యునైథింక్'' అన్నాడు.

వాణ్ణి చంపబుద్ధయింది. నన్ను ఎప్పుడైనా లోపలికి పంపగలవారు పావు గంట సేపు ఎందుకు నిలవేసి వుంచినట్లు మా పుస్తకాల షాపులో ఇంత అర్థం లేకుండా ఎవరూ ప్రవర్తించరు. వాడి మీద స.ప్రా.తో ఫిర్యాదుచేద్దామా అన్నంత


దినెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్
నెల్లూరు, ఫోన్ నెం: 328221

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై యిచ్చుచున్న అధిక వడ్డీలు

| | | | |
|---|---|---|---|
| 15 రోజులనుండి 30 రోజుల వరకు | 5.5% | 1 సం. నుండి 2 సం.ల లోపు | 9.5% |
| 31 రోజుల నుండి 179 రోజుల వరకు | 7.5% | 2 సం.ల నుండి 3 సం.ల లోపు | 10.5% |
| 180 రోజుల నుండి 1 సం. లోపు | 8.5% | 3 సం.లు ఆపైన | 11% |

అన్ని వాణిజ్యబ్యాంకుల కన్నా అధికమైన, ఆకర్షణీయమైన వడ్డీలు మరియు
మా శ్రీనిధి డిపాజిట్లు మీ సొమ్మును 78 నెలలలో రెండింతలు చేస్తుంది.
త్వరపడి డిపాజిట్లు చేసి అధిక లాభాలు పొందండి.

యం. ప్రసాదరావు
జనరల్ మేనేజరు

వేనాటి మునిరెడ్డి
ఛైర్మన్




అంతవరకు ఎక్స్ట్రా నటీమణిగా వేషాలు ధరిస్తున్న కాంచనమాల, ఆ రోజులలో సంచలన చిత్రాలు నిర్మించిన గూడవల్లి రామబ్రహ్మంగారి దగ్గరకు వెళ్ళి ఏదైనా చిత్రంలో అవకాశం ఇప్పించమని అడిగింది. ''నీది ఫొటోజెనిక్ ముఖం కాదు. నువ్వు సినిమాలకు పనికి రావు'' అని ఆయన నిష్కర్షగా చెప్పి పంపించేశారు. ఇది జరిగిన మూడేళ్ళకు రామబ్రహ్మంగారు తెనాలిలో వుంటున్న కాంచనమాల దగ్గరకు స్వయంగా వెళ్ళి 'మాలపల్లి' చిత్రంలో ముఖ్యపాత్రకు కాంచనమాలను సెలెక్ట్ చేశారు. లోగడ ఆమెను తిప్పి పంపిన సంగతి రామబ్రహ్మంగారికి జ్ఞాపకం లేదు. కాని కాంచనమాల మాత్రం అప్పటి సంఘటనను మర్చిపోలేదు. తర్వాత ఒక సందర్భంలో ''నీది ఫొటోజెనిక్ ముఖం కాదని ఎవడనగలడు'' అన్నారట గూడవల్లి. శ్రీమతి కాంచనమాల పెద్దగా నవ్వి పూర్వపు సంఘటన వివరిస్తే- ''ఏ మూడ్లో వుండి అలా అన్నానో'' అని పశ్చాత్తాపపడ్డారట ఆయన.

కోపం వచ్చింది.

నేను లోపలికి వెళ్ళాను. అడుగడుగునా నన్ను ఎవరో ఒకరు అటకాయించి ఎవరితో పని అని అడుగుతూనే వచ్చారు. నేను నా దగ్గిర ఉన్న బ్రహ్మాస్త్రం వాళ్ళకు చూపుతూనే వచ్చాను. ఏ ఒక్కరూ దాన్ని చూసి బెదిరినట్టు కనిపించ లేదు. నన్ను ఒకడు మరొకడి దగ్గిరికి తీసుకెళ్ళాడు. ఆ మనిషి రైల్వే స్టేషనులో బుకింగ్ క్లర్కు లాగున్నాడు. స.ప్రా. మాత్రం కాదు- ఆయన్ని నేను చూశాను.

ఈ బుకింగ్ క్లర్కు నన్ను చూడగానే 'ఏమిటి' అన్నట్లు తల ఆడించి, అర్జంటు పని మీద ఉన్నవాడిలాగా టెలిఫోన్ రిసీవరు ఎత్తి డయల్ చెయ్యబోయి, మానేసి, రిసీవరు పెట్టేశాడు తరువాత ఎదురుగా ఉన్న నోట్పాడ్ దగ్గరికి లాక్కుని జేబులోంచి పెన్ను తీసి, దాని కాప్ తీసి, ఏదో రాయబోయి మానేసి, కాప్ మళ్ళా పెట్టేసి, పెన్ను మళ్ళా జేబులో పెట్టేసుకున్నాడు. ఆ తరువాత తనకు కుడిపక్కనున్న మాగజీను ఎత్తి, పెద్ద చప్పుడుతో ఎడమ పక్కన పెట్టి అప్పుడు తలఎత్తి నాకేసి చూసి, 'ఏం ఏమిటి ఏం పని' అని తాను అడగదలుచుకున్న ప్రశ్న కోసం తడువుకున్నాడు.

బు.క్లా. ఏదో మెంటల్ కేసని నాకు అనుమానం వేసింది.

అంతదాకా మౌనంగా నిలబడే వున్న నేను 'ప్రొప్రయిటరుగారిని చూడాలండి' అన్నాను.

బు.క్లా. ముఖం కోపంతో కందగడ్డలాగయింది. ఆయన పొగలూ, మంటలూ కక్కుతూ నిలువూగా వణికిపోతూ, 'అడ్డమైన వాళ్ళందర్నీ ప్రొప్రయిటరు గారు చూడాలండీ. మేమంతా ఉన్నదెందుకిక్కడ. మీ ఘనమైన పనేమిటో నాకు చెబితే నేనే చూడగలను. అదీగాక- ఫర్ యువర్ ఇన్ఫర్మేషన్ ప్రొప్రయిటరు గారు ఊళ్ళో లేరు. ఊటీ వెళ్ళారు. ఇంకా పదిహేను రోజులదాకా రారు.' అన్నారు.

'సరే, నాకేమీ తొందరలేదు. పదిహేను రోజులయాక, టెలిఫోను చేసి మరీ వస్తాను' అన్నాను.

'ఆయన ఊళ్ళో ఉంటే మాత్రం స్వయంగా చూస్తారేమిటి మా దగ్గరికే మిమ్మల్ని పంపవచ్చు' - అన్నారు బు.క్లా. తన నాటకమంతా మార్చేసి.

'మేము, మా దగ్గరికి' అని ఆయన ఎవర్ని తనలో కలుపుకుంటున్నాడో, లేక తానే పదిమంది పెట్టనుకుంటున్నాడో నాకు తెలియలేదు. నేనాయన మాట వినిపించుకోకుండా బయటికి నడిచాను.

బయటికి అడుగు పెట్టగానే ఒక కళ్ళజోడాయన ఎదురై, నన్ను చూసి ఆగాడు. ఎందుకోగానీ, ఆయన్ను చూడగానే నాకు నా బ్రహ్మాస్త్రాన్ని ఆయన చేతికివ్వబుద్ధయింది. ఇస్తూ 'ప్రొప్రయిటరు గారు వూళ్ళోలేరుట' అన్నాను.

కళ్ళజోడు బ్రహ్మాస్త్రాన్ని చదువుకుని, 'ఆయన లేకపోతే నేంలేండి- ఇలా రండి-' అంటూ దగ్గిరిలోనే ఉన్న ఒక గదిలోకి దారితీశాడు. మేము ప్రవేశించే దాకా గది ఖాళీగానే వున్నా, పైన ఉన్న ఫాను మాంచి జోరులో తిరుగుతున్నది.

కళ్ళజోడు బల్ల వెనక్కి పోయి కుర్చీలో నన్ను తన కెదురుగా కూర్చోమన్నాడు.

ఇద్దరమూ కూర్చున్నాక ఆయన పుట్టెడు దిగులుతో, 'ఖాళీలేమీ లేవండీ! మీరేంపని చెయ్యగలరూ' అన్నాడు.

వ్యవహారం మొదటికొచ్చింది. నాదేం పోయింది ప్రొప్రయిటరుగా ఉండమన్నా ఉంటాను. మొదలీ కళ్ళజోడుకు గేట్ కీపరు పని అయినా యిప్పించే త్రాణ ఉన్నదీ లేనిదీ నాకు తెలీదు.

'ఏపని ఇచ్చినా చేస్తానండి. ప్రొప్రయిటరు గారు ఏమిద్దామనుకున్నారో నాకు తెలీదు' అన్నాను.

'అదే వచ్చిన చిక్కు. ప్రొప్రయిటరు గారు ఏమీ అనుకోరు. ఆ డీటేల్సన్నీ మేమే చూసుకోవాలి.' అన్నాడు కళ్ళజోడు.

ఈయన కూడా 'మేం' అనే అంటున్నాడు. స.ప్రా.గారి పనులన్నీ చేసేటందుకొక క్లబ్బులాటిది ఉన్నట్టుంది.

నేనేమీ జవాబు చెప్పలేదు. ఆయన నన్నేమన్నా అడిగాడు గనుకనా

'చూడండీ ఒక ప్రూఫ్ రీడర్ సీటు ఖాళీ అయింది. ఉన్న ప్రూఫ్రీడర్లలో ఒకాయన టర్నప్స్ కంపెనీకి కాషియర్గా వెళ్ళిపోయారు. ప్రస్తుతం అందులో చేరుతారా ఏమిటి ప్రొప్రయిటరుగారొచ్చేదాకా!' అన్నాడు కళ్లజోడు.

నే నాటే మతిమంతుణ్ణి కాను. నాకున్న మతి కూడా పోతున్నట్లయింది. ఖాళీలు లేవని క్షణం క్రిందట అన్నవాడు, ప్రూఫ్ రీడరు సీటు ఖాళీగా ఉందంటున్నాడు. ఆ సీటు ఖాళీ చేసిన వాడు ఇంకెక్కడికో ఎకౌంటెంటుగా పోవడమేమిటి ఎకౌంటెంటు పని చెయ్యదగిన వాడు ఇక్కడ ప్రూఫ్ రీడర్గా ఎందుకు పనిచేస్తున్నాడు. రేపు ఇక్కడి కంపోజిటరు ఫిలిం డైరెక్టరుగా వెళ్ళిపోతే జీవితం ఇంత వెర్రాసుపత్రా

అది సరే. ఆ ప్రూఫ్ రీడరు పని కావాలో వద్దో నన్ను నిర్ణయించ

మంటారేమిటీ నన్ను ఆఫీస్ బాయ్‌గా వేసే అధికారం కూడా ఆ కళ్ళజోడుకు లేదనే అనుమానంతో 'పోనీ అదే ఇప్పించండి' అన్నాను.

'ఆల్ రైట్!' అంటూ ఆయన టెలిఫోనెత్తి, డయల్ చెయ్యటానికి వేలు కూడా ఎత్తి, 'జీతం ఎంత ఇమ్మన్నారు' అని అడిగారు.

'ఓ వెయ్యి తగలేయించండి.' అందామని మహా అనిపించింది. కాని అనే త్రాణ లేదు.

'మీరు ప్రూఫ్ రీడర్ల కేమిస్తారో నాకేం తెలుసు' అన్నాను.

'ఇప్పుడున్న చోట మీ కేమిస్తున్నారు.' అని అడిగాడు కళ్లజోడు.

చెప్పాను. నిజమే చెప్పాను.

'సరే. అంత తక్కువ ఇవ్వటం జరగదనుకోండి. సరే ప్రొప్రయిటరు గారు వచ్చాక ఆ సంగతి తేల్చుకోవచ్చు' అన్నాడాయన.

నేను ఉభయ భ్రష్టుణ్ణవుతానని భయం వేసింది.

'పోనివ్వండి. నాకేమీ తొందరలేదు. ప్రొప్రయిటరు గారు వచ్చాకే జాయినవుతాను.' అంటూ లేచాను.

'మీయిష్టం' అన్నాడు. క.జో.

***


వారం రోజులు గడపనిచ్చి ప్రతిరోజూ 'సరస్వతి'కి టెలిఫోన్

## గిడుగు విసురు


జయంతి రామయ్య పంతులు గారు గ్రాంధిక భాషావాది. అయితే వారి సమకాలికులు అయిన గిడుగు రామ్మూర్తి పంతులు గారు వ్యావహారిక భాషావాది. భాషాపరంగా వారి మధ్య గల భేదాభిప్రాయాలను పురస్కరించుకుని సందర్భం వచ్చినప్పుడల్లా ఒకరిపై ఒకరు విసుర్లు విసురుకోవడం పరిపాటి. ఒకసారి జయంతి రామయ్య పంతులు గారు ఎక్కడో పొరబాటున- ''తలకు నూనె వ్రాసుకుని ...'' అని రాశారట. అది చూసిన గిడుగు పిడుగు- ''అవును రామయ్యా పంతులు గారు తలకు నూనె వ్రాస్తారు. పుస్తకాలేమో రాస్తారు'' అని చమత్కరించారు.




దీపావళి మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు



Mahindra



మహీంద్ర & మహీంద్ర లి. అధీకృత డీలర్స్ ట్రాక్టర్లు మరియు జీపులు


Durga

శ్రీ దుర్గా ఆటోమోటివ్స్

8/325-బి, అల్మాస్‌పేట, కడప-516001. A.P.

Ph: 41428, 41048, Fax: 08562-41149

Gr: Durgatract




## మారని మనసులు

సుప్రసిద్ధ దర్శకుడు స్వర్గీయ ఆదుర్తి సుబ్బారావు పొగడ్తలకు లొంగని అసాధారణ వ్యక్తిగా చిత్రరంగంలో వాసికెక్కారు. దర్శకుడంటే సర్వాంతర్యామి అనే అర్థాన్ని నిలబెట్టారాయన. ఎదుటి వారు ఎంత మెచ్చుకున్నా ఏదైనా ఒక సీను ఆయనకు నచ్చకపోతే తనని తనే హేళన చేసుకుని దానిని సంస్కరించేవారు. ఓసారి చిత్ర నిర్మాణంలో వుండగా కథ సరిగ్గా నడవడం లేదని మూడోసీనుని డెబ్భై మూడో సీనుకి జరపవలసి వచ్చింది. అలా మార్పు చేశాక యూనిట్‌లో వారంతా చాలా బాగుంది అన్నారు తెగ ప్రశంసిస్తూ, అందుకు ఆదుర్తి పకపకా నవ్వి ''మన స్క్రీన్ ప్లే యిలా ఏడిసింది'' అన్నారట. నిజానికి స్క్రీన్ ప్లే కట్టుదిట్టంగా వుంటే సీనులు మార్చే అవకాశం వుంటుందా బాగుందన్న వారికి యిక ఫీలింగ్స్ ఏముంటాయి

చేస్తూ వచ్చాను.

'ప్రొప్రయిటరు గారు వచ్చారా'

'ఎక్కణ్ణుంచి'

'ఏమో. నాకేం తెలుసూ ఊరికి వెళ్ళారన్నారే'

'ఏ ఊరూ'

టెలిఫోను పెట్టేశాను.

ఇంకోసారి-

'ప్రొప్రయిటరుగారు ఊళ్ళోకొచ్చారా'

'మీరెవరు ఏం పని ఉద్యోగం విషయమా ఉద్యోగాల విషయం టెలిఫోను మీద మాట్లాడటానికి వీల్లేదండి.'

ఈసారి అవతలవాడే పెట్టేశాడు.

మరోసారి-

'ప్రొప్రయిటరు గారు ఎప్పుడొస్తారండి'

'తెలీదు. వారీ పూటే హైదరాబాదు వెళ్ళారు.'

'ఊటీ నుంచి ఎప్పుడు తిరిగొచ్చారు'

'అయ్యా. నాకు తెలిసినంతవరకు వారు ఊటీకాని, కొడేకానలుగాని, డార్జి లింగుగాని మరే చల్లని కొండ ప్రదేశంగాని వెళ్ళలేదు.'

ఎవడో చెడిబతికిన జర్నలిస్టు. పాపం!

టెలిఫోను నేనే పెట్టేశాను...

ఓ రోజున మా షాపుకు ఒక బట్టతలాయనవచ్చి, 'రాధికా సాంత్వనంగాని, వైజయంతీ విలాసంగాని, అలాంటిదే మరో పుస్తకంగాని ఉందా' అని అడిగాడు.

ఒక అరడజను బూతు పుస్తకాలు ఆయన ముందు పడేశాను. ఆయన వాటిలోని రసవత్తర ఘట్టాలను, ఈగలు పుండును పసికట్టినంత తేలిగ్గా పసికట్టి మెరిసే కళ్ళతో చదవసాగారు. ఏదీ కొనడని అప్పుడే ఊహించాను.

'అయ్యా! తమరెక్కడ పనిచేస్తుంటారు'

'ఊ' అన్నాడు పరధ్యానంగా బట్టతల.

'ఏం లేదు. తమర్ని ఎక్కడో చూసినట్టుంది.'

రసవద్ఘట్టం నుంచి మహా అయిష్టంగా ఊడివచ్చి, 'నేనా! సరస్వతీ ప్రచురణల్లో' అంటూ బ.త. బుడుంగున మళ్ళీ పుస్తకంలో మునిగాడు.

నా తల్లో ఫ్లడ్ లైటు వెలిగింది.

'కావలిస్తే ఈ పుస్తకాలు ఇంటికి పట్టుకెళ్ళి, చదువుకుని రెండు రోజుల్లో మళ్ళీ తెచ్చి ఇవ్వొచ్చు. కాని, ఒకటి చెప్పండి. తమరు సరస్వతిలో ఏం పని చేస్తారు.'

సెక్సు కన్నా ఇంపైన విషయం ఎత్తినట్టున్నాను. ఆయన రాధికా సాంత్వనానికి స్వస్తి చెప్పేసి, నాకేసి చూసి ఒక వింతనవ్వు నవ్వి, 'సరస్వతిలో నేనేం చెయ్యనని అడిగితే ఇంకా బావుండేది. అయ్యా, అక్కడ నేను చెయ్యనిదంటూ




## ఏదైనా ఒక్కటే!

సాహితీ సమితి సభాపతి తల్లావజ్ఝల శివ శంకరశాస్త్రిగారు పండితులు, కవి మాత్రమే కాదు - దేశ భక్తుడు కూడా. సత్యాగ్రహోద్యమంలో అనేకమార్లు శ్రీకృష్ణ జన్మస్థానం అలంకరించారు. ఒకసారి కథక మాణిక్యం శ్రీ మునిమాణిక్యం శివశంకరశాస్త్రి గారిని బందరు వచ్చి తమ యింట వారం రోజుల పాటు అతిథిగా వుండవలసిందని కోరారు. ప్రస్తుతం వీలుపడదన్నారు శాస్త్రిగారు. తప్పదు నాల్రోజులైనా వుండాలని పట్టుబట్టారు మునిమాణిక్యం గారు. చివరకు శివశంకర శాస్త్రి గారు ''నేనెట్లాగూ జైలుకు వెడుతున్నాగా, ఇప్పుడు బందరు రాకపోతే యేం'' అన్నారట. శాస్త్రి గారి దృష్టిలో బందరు అయినా, జైలైనా బలవంతం వొకటే అని తెలిశాక మరి బలవంతం చేయలేదట మునిమాణిక్యం.

లేదు. అన్ని డిపార్టుమెంట్ల వాళ్ళు పిలుస్తారు. చంపేస్తారనుకోండి! (ఏదో జ్ఞాపకం వచ్చి గట్టిగా నవ్వాడు.) ఓసారో గమ్మత్తయింది. మా జెనరల్ మానేజర్ నా కోసం పది హోట్లకి టెలిఫోన్ చేశాట్ట. ఎక్కడా లేను. నా మీద ఇంత పొడుగున రాసి ప్రొప్రయిటరు గారికి పంపాడు. అంతసేపూ నేను ప్రొప్రయిటరు గదిలోనే ఉన్నాను. చాలా అర్జెంటు విషయం మాట్లాడుతూనూ. 'డోంట్ మేక్ సిల్లీ కంప్లెంట్స్. జీ.కే. వాజ్ విత్మీ ఆల్ ది టైమ్' అని ప్రొప్రయిటరు టెలిఫోనులో జనరల్ మానేజర్ని గట్టిగా చివాట్లెట్టాడు. 'జీ.కే. వాజ్ విత్మీ ఆల్ ది టైమ్!' హహ్హహ్హహ్హ! 'ఆల్ ది టైమ్!' అంటూ బ.త. గొప్ప పారవశ్యంలో- రాధికా సాంత్వనం కూడా ఇన్వని ఆనందంలో- పడ్డాడు.

'అయితే చూడండి బాబూ ప్రొప్ర యిటరు గారు ఊళ్ళో ఉన్నారా' అని అడిగాను.

'ఏమిటి కథ'

నా బ్రహ్మాస్త్రం పైకి తీశాను. అది ఈపాటికి కొంత షాప్ సాయిల్ అయివున్నది. ఇంకొంత కాలమైతే తూకానికి అమ్మవలసిందే!

బ.త. (లేక జీ.కే.) కాగితాన్ని వాటర్ మార్క్‌తో సహా పరీక్షించి, 'ఇది డ్రాఫ్ట్ చేసిన వాడు రాంబందు. రాంబందు అన్నది ముద్దు పేరులెండి. అసలు పేరు రాంభద్రం. ఏం ఉత్తరమండీ ఇదీ. వాడి శ్రార్ధం డ్రాఫ్టు! ప్రొప్రయిటరు చెప్పేది సరిగా వినడు. విన్నది అర్థం కాకపోతే క్లారిఫై చేసుకోడు. ఏదో ఖాళీ చూసి మిమ్మల్ని అపాయింటు చెయ్యమని ప్రొప్రయిటరు చెప్పి ఉంటారు.

## ఆంధ్రరత్న హాస్యం

ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలక్రిష్ణయ్య గారు మంచి హాస్యప్రియులు. వారు స్కూల్ ఫైనల్ పూర్తి చేశాక చీరాల తాలుకా ఆఫీసులో కొద్ది రోజులు గుమాస్తాగా పనిచేశారు. ఏదో సందర్భంలో ఆత్మగౌరవం అధికంగా గల ఆ వూరి పెద్దాయన ఒక పత్రం మీద సంతకం చేస్తూ ''వెంకట్రామయ్యగారు వ్రాలు'' అని వ్రాశారు. తర్వాత ఆయనకు ఆఫీసు నుంచి దాని తాలూకు కాయితం ఏదో పంపవలసి రాగా కవరు మీద ''వెంకట్రామయ్య గారు గారికి'' అని గోపాలక్రిష్ణయ్యగారు వ్రాశారు. దాన్తో ఆయనకు కోపం వచ్చి, కవరుతో సహా ఆఫీసుకు వచ్చి ఆఫీసరుకు ఫిర్యాదు చేశారు.

''ఆయన సంతకంలో 'గారు' అని పెట్టారు. అది చూసి వారి పేరులో గారు వుందనుకున్నాను సార్'' అన్నారు ఆంధరత్న సవినయంగా. అప్పటి నుంచి పెద్దాయన ఆ పద్ధతికి స్వస్తి చెప్పారు.





# శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం

సింహాచలం, విశాఖపట్నం-530 028, ఫోన్: 715264



స్వామి వారి నిత్యరూపం

## శ్రీ సింహాద్రినాథ నిత్యాన్నదాన పథకము

శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారిని దర్శించుటకు విచ్చేయు భక్తుల సౌకర్యము కొరకు ప్రతి నిత్యము మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేయుటకు శ్రీ సింహాద్రినాథ నిత్యాన్నదాన పథకము రూపొందించబడినది. ఈ పథకం ద్వారా సుదూర ప్రాంతముల నుంచి వచ్చు భక్తులకు కొంతమేరకు భోజన దాతల ద్వారా కల్పించుటకు దేవస్థానం సంకల్పించియున్నది.



స్వామివారి నిజరూపం

## అన్ని దానముల కన్నా అన్నదానము మిన్న

దానంకన్నా కీర్తి గొప్పది. ధన దానం కన్నా, భూదానం కన్నా,
గోదానం కన్నా ఎంతో గొప్పది అన్నదానం అని అన్ని వేదములు ఘోషించుచున్నవి.
అందుకే ఈ మహత్తర పుణ్య కార్యములో పాల్గొనుటకు, దాతల నుండి భూరి విరాళములు స్వీకరించుటకు దేవస్థానం వారు అన్నదాన పథకము రూపొందించినారు. దాతలు అవకాశమును బట్టి చెల్లించు మొత్తమును ఈ క్రింద పేర్కొన్న ప్రకారము వర్గీకరించిరి.

1. **మహారాజ పోషకులు: రూ. 1,00,000/-** లక్ష రూపాయిలకు పైన ఇచ్చు దాతలకు సంవత్సరములో ఒక వారం రోజులు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వసతి, భోజన సౌకర్యము, ఒకరోజు స్వామి వారి నిత్య కళ్యాణము దర్శనం ఏర్పాటు చేయబడును. దాత పేరున టిక్కెట్లు ముద్రించి వార్షిక కళ్యాణం, మరియొక ముఖ్య పర్వదినమున వెయ్యి నుండి రెండు వేల మంది భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. **2.రాజపోషకులు: రూ. 50,000/-** యాభై వేల రూపాయిలకు పైన ఇచ్చు దాతలకు ఒక సంవత్సరములో ఐదు రోజులు ఉచిత వసతి, భోజన సదుపాయం, ప్రత్యేక పూజా కళ్యాణం, దర్శనం ఏర్పాటు చేయబడును. శ్రీ స్వామి వారి పర్వదినములలో వెయ్యి మందికి అన్నదానం జరుపబడును. **3. పోషకులు: రూ. 10,000/-** పదివేల రూపాయిలు ఆపైన విరాళములు ఇచ్చు దాతలకు సంవత్సరములో మూడు రోజులు ఉచిత వసతి, భోజనం, ప్రత్యేక దర్శనం, శ్రీ స్వామి వారి గరుడ సేవ ఏర్పాటు చేయబడును. పర్వదినములలో రెండు వందల మందికి నిత్యాన్నదాన పథకంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేయబడును. **4. దాతలు: రూ. 1,116/-** వెయ్యి నూట పదహార్లు ఇచ్చు సర్వదాతలకు ఒకరోజు దాతలకు భోజనం, దర్శనం ఏర్పాటు చేయబడును. ఒకరోజు 20 మంది భక్తులకు ఉచిత భోజన సౌకర్యము ఏర్పాటు చేయబడును.

పై విరాళములన్నియు బ్యాంకులలో శాశ్వత డిపాజిట్లుగా ఉంచి వాటిపై వచ్చు వడ్డీతోనే శ్రీ సింహాద్రినాథ నిత్యాన్నదాన పథకము నిర్వహించబడును. దాతలు వారు కోరిన రోజున వారు కోరిన వారి పేరున అన్నదానము జరుపబడును. విరాళములు పంపువారు ఏ జాతీయ బ్యాంకుపైనయినా డి.డి./చెక్కు ద్వారా శ్రీ కార్యనిర్వహణాధికారి, సింహాచలం దేవస్థానం పేరున శ్రీ సింహాద్రినాథ నిత్యాన్నదాన పథకము నిధికి పంపవచ్చును. విరాళములు పంపువారు అన్నదానము ఎవరి పేరున, ఏ గోత్ర నామములతో, ఏ రోజున (తేది గాని తిథి) చేయవలయునో వివరించుచూ పూర్తి అడ్రస్‌తో వ్రాయవలెను. దాతలు చెల్లించు విరాళములపై ఆదాయపు పన్ను 80 'జి' సెక్షన్ ప్రకారం మినహాయింపు సెక్షన్ 13 (1) ఆఫ్ ఇన్‌కమ్‌టాక్స్ యాక్టు 1961 ప్రకారం కలదు. శ్రీ సింహాద్రినాథ నిత్యాన్నదాన పథకంలో భక్తులు యథాశక్తి పాల్గొని నిరంతరం స్వామిని సేవిస్తూ తరింతురు గాక!

**పి. ఆనందగజపతిరాజు**
వ్యవస్థాపక ధర్మకర్త, సింహాచల దేవస్థానం

**వి. శంకరరెడ్డి** బి.ఎ., బి.ఎల్.
కార్యనిర్వహణాధికారి మరియు ప్రాంతీయ సంయుక్త కమిషనర్, సింహాచల దేవస్థానం



## పానుగంటి ప్రసంగం

పానుగంటి వారిని ''చతుర వచోనిధి'' అనడానికి సాక్షిని మించిన సాక్ష్యం ఏం కావాలి 1922 ఆంధ్ర సాహిత్య పరిషత్తు వార్షికోత్సవ సభకు పానుగంటి వారిని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. వారి అధ్యక్షోపన్యాసం యిలా సాగింది-

''... నేను పండితుడనుగానని ఈ ఊరి వారెరుగుదురు. పై గ్రామముల వారెరుగుదురు. సాహిత్య హీనతలో జగమెరిగినవాడను గాని, సాధారణుడను గాను. ఇట్టి నన్ను పరిషత్తు వారేల ఎన్నుకొనిరో నాకు తెలియదు. వెనుక జరిగిన పది పరిషత్సభలకు పండితుల నెన్నుకుంటిమి కదా! ఈసారి అ పండితుడననెన్నుకుందుము. ఇంతలో చెడిపోవునదేమున్నదని వూహించి మార్పు కొరకై నన్నెన్నుకొని వుందు రేమో ఎటులైననేమి అవి మహాజనుల యాజ్ఞ తులశీదళములవలె శిర మున ధరించి యిట నిలవబడితివి...''

కనీసం జీతం ఎంతివ్వాలో కూడా అడిగి తెలుసుకోకుండా ఇలా తలా తోకాలేని లెటరు డ్రాఫ్టే చేసేశాడు. ఈ దేభ్యానికి కంపెనీ కారు పోతుంది. వాడి పిల్లలు స్కూలుకు పోవటానికి, భార్య పేరంటానికి పోవటానికీ, అందరూ కలిసి తిరుపతి వెళ్ళటానికి కంపెనీ కారే. వాళ్లింట్లో ఎవరూ కూడా కంపెనీ కారులో తప్ప వీధి గుమ్మం దాటి వెళ్ళరనుకోండి!' అంటూ చాలా విషయాలు చెప్పాడు.

ఆ ప్రవాహానికి సిమెంటు లేని ఆనకట్ట వేసి 'అయితే నన్నింతకీ ఏం చెయ్యమన్నారు' అన్నాను.

'కొంచెం ఆలోచించుకోనివ్వండి' అంటూ బ.త.చూపుడు వేలితో ముక్కుమీద అయిదారుసార్లు లయ ప్రకారం కొట్టుతున్నాడు. చాలా మంది నుదుటి మీద కొట్టుకుంటారు. ఈయనకు నుదురుండాలిసిన చోట ముక్కున్నట్లుంది. ఆయన పైకి ఆలోచిస్తున్న వాడల్లే 'ప్రొడక్షన్‌లో ఖాళీ లేదు. సేల్స్ సెక్షన్లోనూ లేదు. ప్రూఫ్ రీడర్స్‌లోనూ లేదు' అని ప్రారంభించాడు.

'ఒక ప్రూఫ్ రీడర్ సీటు ఖాళీ అయిందన్నారే' అన్నాను. 'క్రిందటి వారం ఒక ఎమ్మే బియల్ ఆ సీటు భర్తీ చేశాడు. అన్నట్టు ఒక జూనియర్ ఎకౌంట్స్ క్లార్క్ కావాలండీ! ఆ సీటు ఖాళీ కాబోతున్నది.' అన్నాడు బ.త.

నాకు ఆసక్తి పుట్టింది. 'ఆ సీటులో ఉన్న వారెక్కడికి పోతున్నారండీ' అన్నాను.

'నీలగిరి టీ ఎస్టేటుకు డిప్టీ మేనేజరుగా పోతున్నారు.' అనుకున్నట్టే అయింది.

ఆయన ఇంకా చాలా విషయాలు చెప్పాడు. వాళ్ళ కంపెనీలో ఉన్న వాళ్ళు బాగుపడతారట. గోడౌను కీపరు జీతం నూరు రూపాయలట. బయటికి పోయినవాళ్ళు యింకా బాగుపడతారట. సంపాదన వెయ్యికి పైనే ఉంటుందట. అదెలా సాధ్యమన్నాను.

'స్టాక్ చెకింగ్ చేసినప్పుడు కదండీ తెలుస్తుందీ అధమం పాతిక వేల రూపాయిల పుస్తకాలైనా షార్టయి ఉండాలి. ఆ గోడౌన్‌లోకి ఎవరు పోతారు ఎలా చెకింగు చేస్తారు! మహా సముద్రం!'

పోతూ పోతూ బ.త. నన్ను మర్నాడు పదకొండూ, పన్నెండూ గంటల మధ్య మా ఆఫీసుకు రమ్మనీ, తనను చూడమనీ అన్నాడు. అలాగే నన్నాను.

మర్నాడు నేను 'సరస్వతి'కి వెళ్ళేసరికి పన్నెండు కావస్తున్నది. దేవుడు ప్రత్యక్షమైనట్టుగా ప్రొప్రయిటరు గారు ఎవరో ఇద్దరు పెద్ద మనుషులతో మాట్లాడుతూ గేటు దగ్గిరే కనిపించారు. ఆయనా నాకేసి చూశాడు. కాని నమస్కారం చెయ్యటానికి నేను చేతులెత్తుతుండగానే ఆయన చూపు తిరిగి పోయింది.

ఆయన నన్ను గుర్తించినట్లు లేదు. నేను తెల్ల చొక్కా వేసుకోక గళ్ళ చొక్కా వేసుకున్నందువల్లనేమో.

ఆ ఇద్దరు పెద్దలూ నమస్కారాలు చేసి సెలవు పుచ్చుకుంటూండగా నేను స. ప్రొ. ను సమీపించి నమస్కారం చెప్పాను.

ఆయన చిన్నగా నవ్వి, 'ఎవరూ' అన్నాడు.

'పార్వతీశం మా పెత్తల్లికొడుకేనండి' అన్నాను.

ఆయనకు లింకు దొరికినట్టు లేదు.

'ఏ పార్వతీశం మా బైండరా' అన్నాడాయన.

'కాదండీ. మీ అల్లుడు గారి కలీగ్. ఆ రోజు మేమిద్దరం తమ దర్శనం చేసుకున్నాం. తమరు నాకు ఉద్యోగం ఇస్తామన్నారు. మీ ఆఫీసు నుంచి ఈ ఉత్తరం వచ్చింది. వచ్చి కూడా శాన్నాళ్ళయింది'

మడతల దగ్గిర చిరుగు చూపుతున్న బ్రహ్మాస్త్రం పైకి తీశాను. కాలచక్రం రాసినట్టుందే ఒరే! వీర్ని 'రాంభద్రం దగ్గరికి తీసుకుపోరా!' అని ఒక ఖాకీ టోపీ గాడికి నన్ను అప్పగించి స. ప్రొ మెత్తగా నడుచుకుంటూ, దారి వెంట కనిపించిన వాడినల్లా ఆకర్షించి చిన్న గుంపును పోగు చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

'రాంబందు' అన్న ముద్దు పేరు గల రాంభద్రం నా ప్రాణానికి సరికొత్త వాడు. ఆయన నన్ను చూసి పెదవి విరిచారు. బ్రహ్మాస్త్రం చూసి మళ్ళీ పెదవి విరిచాడు.

'ఖాళీలేమీలేవు' పెదవి విరిచాడు. 'ఎప్పుడనంగా రాసిన ఉత్తరం! ఇన్నాళ్ళేం చేస్తున్నారు' పెదవి విరిచాడు. పెదవి విరుస్తూనే టెలిఫోను ఎత్తి ఏదో నంబరు డయల్ చేసి ఇంకెవరితోనో మాట్లాడాడు. పెదవి విరిచాడు. ఇంకో నంబరు డయల్ చేసి ఇంకెవరితోనో మాట్లాడి మళ్ళీ పెదవి విరిచాడు.

'మీ ఎడ్రసిచ్చి పొండి.' అన్నాడు.

ఈ లెక్కన వాళ్ళ ఫైళ్ళ నిండా నా ఎడ్రసులే ఉంటాయి. నాకేం నష్టం! ఎడ్రసిచ్చి వచ్చేశాను.

అంతే. ఆ తరవాత ఏమీ జరగలేదు. మరి సెలవా.